## వెండి దీపాల విరాళం



కీసర: కీసరగుట్ట శ్రీ రామలింగేశ్వరస్వామి దేవస్థానానికి శుక్రవారం కీసరకు చెందిన మోహన్ లాల్ చౌదరి రూ.2.5 లక్షల విలువ చేసే నాలుగు వెండి దీపాలను విరాళంగా అందజేశారు. ఈ మేరకు శుక్రవారం స్వామివారి గర్భాలయంలో నిర్వహించిన అభిషేక పూజలో వెండి దీపాలకు ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం ఆలయ చైర్మన్ నారాయణకు మోహన్‌లాల్ విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ సుధాకర్‌రెడ్డి, ట్రస్టుబోర్డు సభ్యులు, మోహన్ లాల్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## స్వామి యువజన సంఘం అధ్యక్షుడిగా గోవర్ధన్



ఘట్‌కేసర్: మర్పల్లిగూడ స్వామి వివేకానంద యువజన సంఘం నూతన అధ్యక్షుడిగా గోవర్ధన్ శుక్రవారం ఎంపికయ్యారు. గ్రామంలోని బీరప్ప ఆలయ ఆవరణలో సమావేశం నిర్వహించి నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడిగా మహేశ్, ప్రధాన కార్యదర్శిగా కిశోర్, సంయుక్త కార్యదర్శిగా హరికృష్ణ, కోశాధికారులుగా రాజు, మహేందర్‌ను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు మాట్లాడుతూ..యువజన సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. అనంతరం నూతన కమిటీ సభ్యులను సత్కరించి అభినందనలు తెలియజేశారు.

## బ్రూక్ బాండ్ కంపెనీ కార్మికుల సమావేశం



మాట్లాడుతున్న మాజీ ఎంపీపీ సుదర్శన్‌రెడ్డి

ఘట్‌కేసర్: పట్టణంలోని బ్రూక్ బాండ్ స్కూల్ ఆవరణలో ఆ కంపెనీ కార్మికుల సమావేశం శుక్రవారం నిర్వహించారు. కంపెనీ మూతపడడం వల్ల కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు, కార్మికుల ఆరోగ్య పరిస్థితి, కార్మికులకు చెల్లించాల్సిన పరిహారం, బ్రుక్ బాండ్ స్కూల్‌కు చెందిన ఆస్తుల అమ్మకం తదితర అంశాలపై చర్చించారు. గతంలో ఆస్తుల అమ్మకం కోసం స్వీకరించిన అడ్వాన్స్‌లు, ఆస్తుల విక్రయాలపై కార్మికుల ఏకాభిప్రాయంతో నిర్ణయాలు తీసుకోవాలని తీర్మానించారు. మాజీ ఎంపీపీలు సుదర్శన్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, దాసుగౌడ్ కార్మిక యూనియన్ నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

## జవహర్‌నగర్ కమిషనర్‌కు ఉత్తమ అవార్డు



అవార్డు అందుకుంటున్న కమిషనర్ వసంత

జవహర్‌నగర్: జవహర్‌నగర్ కార్పొరేషన్ కమిషనర్ వసంతకు ఉత్తమ కమిషనర్‌గా అవార్డు లభించింది. పట్టణాభివృద్ధి రంగంలో విశేష ప్రతిభ కనబర్చినందుకు కమిషనర్ వసంతకు ఈ అవార్డు లభించింది. శుక్రవారం మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ వద్ద నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో కలెక్టర్ మనుచౌదరి చేతులమీదుగా వసంతకు అవార్డు అందజేశారు.

## ఆకట్టుకున్న వివిధ శాఖల స్టాల్స్



సాక్షి,మేడ్చల్ జిల్లా: మేడ్చల్–మల్కాజ్‌గిరి జిల్లా కలెక్టర్ కార్యాలయం ఆవరణంలో శుక్రవారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా స్వాతంత్ర్య సమర యోధుడు జానాభాయ్‌ని ప్రభుత్వ సలహాదారుడు డాక్టర్ కేశవరావు సత్కరించారు.

**స్టాళ్లను సందర్శించిన కలెక్టర్..**

కలెక్టరేట్ ఆవరణంలో వివిధ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాళ్లను కలెక్టర్ మనుచౌదరి సందర్శించారు. జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ (సెర్ప్), విద్యుత్ శాఖ, జిల్లా పౌరసరఫరాల శాఖ, పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా), ఇందిర మహిళా శక్తి, గృహనిర్మాణ సంస్థ, పాఠశాల విద్యాశాఖలతో ఏర్పాటు చేసిన స్టాళ్లను డీసీపీ కోటిరెడ్డి, అదనపు కలెక్టర్లు రాధికగుప్తా, విజయేందర్‌రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు కాంతమ్మ, విజయకుమారి, సుగుణ బాయి, శ్రీనివాస్‌రెడ్డి, అనిల్ సందర్శించారు.

**అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు..**

జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో కీసర బీసీ వెల్ఫేర్, మేడిపల్లి జెడ్పీహెచ్‌ఎస్, మేడిపల్లి ఎస్టీ వెల్ఫేర్ హాస్టల్, ఉప్పల్ ఎస్సీ వెల్ఫేర్, కీసర సిరి నిటీ స్కూల్ విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఉత్తమ నృత్య ప్రదర్శనలు ఇచ్చినందున విద్యార్థులకు ముఖ్యఅతిథి కేశవరావు మెమొంటోలను అందించి అభినందించారు. ఈ కార్యక్రమంలో డీసీపీ కోటిరెడ్డి, అదనపు కలెక్టర్లు రాధికగుప్తా, విజయేందర్‌రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి హరిప్రియ, డీఈఓ విజయకుమారి, కలెక్టరేట్ పరిపాలన అధికారి రాంమోహన్, ఇన్‌చార్జి డీఆర్డీఓ పీడీ కాంతమ్మ, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి గౌరి ఉమాదేవి పాల్గొన్నారు.



ఐపీఈలో..డైరెక్టర్, ప్రొఫెసర్ శ్రీనివాసమూర్తి, అధ్యాపకులు, విద్యార్థులు



దమ్మాయిగూడ మున్సిపల్ కార్యాలయం వద్ద.. కమిషనర్ వెంకట్‌రెడ్డి తదితరులు



కీసర పీఏసీఎస్ కార్యాలయం వద్ద..



కుందన్‌పల్లి సీఎంఆర్ స్కూల్‌లో..ఎమ్మెల్యే మల్లారెడ్డి తదితరులు

# మువ్వన్నెల రెపరెపలు

మేడ్చల్ జోన్ పరిధిలోని అన్ని ప్రాంతాల్లో శుక్రవారం స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలు, కార్యాలయాలు, బస్తీల్లో మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. ఆయా ప్రాంతాల్లో నిర్వహించిన వేడుకల్లో అధికారులు, రాజకీయ నాయకులు, స్థానికులు పాల్గొని జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా స్వాతంత్ర్యం కోసం పోరాటం చేసిన మహనీయులను స్మరించుకుంటూ వారి చిత్రపటాలకు నివాళులర్పించారు. – మేడ్చల్ జోన్ బృందం



మేడ్చల్ మున్సిపల్ కార్యాలయంలో.. ఎమ్మెల్యే మల్లారెడ్డి



పోచారం మున్సిపల్ కార్యాలయ ఆవరణలో..



మేడ్చల్‌లో..డీసీసీ అధ్యక్షుడు హరివర్ధన్‌రెడ్డి, నాయకులు



కేపీఆర్ఐటీలో..చైర్మన్ కొమ్మూరి ప్రతాపరెడ్డి




మౌంట్‌పోర్ట్ స్కూల్‌లో..



ఘట్‌కేసర్‌లో..



తూంకుంట మున్సిపాలిటీ కార్యాలయంలో..కమిషనర్ జ్యోతి



పూడూర్‌లోని ఎంపీ కార్యాలయంలో.. ఎంపీ ఈటల రాజేందర్




యంనంపేట్‌లోని రాక్‌ఉడ్స్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో..



సంస్కృతి టౌన్‌షిప్‌లో..



ఎల్లంపేట మున్సిపల్ కార్యాలయంలో..



జవహర్‌నగర్‌లో..మాజీ మేయర్ శాంతి, శ్రీకాంత్‌యాదవ్



శామీర్‌పేట తహసీల్దార్ కార్యాలయంలో.. తహసీల్దార్ యాదగిరిరెడ్డి తదితరులు



ఎంపీ ఈటల రాజేందర్ నివాసం వద్ద..



శ్రీకృష్ణపురి కాలనీలో విద్యార్థులను నోట్ పుస్తకాలు పంపిణీ



చెన్నాపురం విజన్ ఇండ్ ఫౌండేషన్‌లో.. సీఐ సైదయ్య, అడ్మిన్ ఎస్ఐ ఇద్రీస్ అలీ, ఎస్ఐలు

# మెరుగైన సేవలే లక్ష్యంగా 'ప్రజాపాలన'

**ప్రభుత్వ సలహాదారు డాక్టర్ కె. కేశవరావు**

సాక్షి, మేడ్చల్ జిల్లా: సమగ్రాభివృద్ధి, మెరుగైన సేవలే లక్ష్యంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన 'ప్రజాపాలన'ద్వారా ప్రజల నుంచి ఎప్పటికప్పుడు దరఖాస్తులు స్వీకరించి అర్హులైన పేదలకు సంక్షేమ పథకాల లబ్ధిని చేకూర్చుతున్నట్లు తెలంగాణ ప్రభుత్వ సలహాదారు (పబ్లిక్ అఫైర్స్) డాక్టర్ కె. కేశవరావు తెలిపారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం మేడ్చల్ కలెక్టరేట్ ఆవరణంలో జాతీయ జెండాను ఆయన ముఖ్యఅతిథిగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. స్థానిక సంస్థలలో విద్యా, ఉద్యోగాలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పించే బిల్లులను ఈ ఏడాది మార్చి 17న రాష్ట్ర శాసనసభ ఆమోదించిందని, సుప్రీంకోర్టు తీర్పునకు అనుగుణంగా రాష్ట్రంలోని ఎస్సీల్లో ఉన్న 59 ఉప కులాలను మూడు గ్రూపులుగా విభజించి గ్రూప్–1లో 15, గ్రూప్–2లో 18, గ్రూప్–3లో 26 కులాలను చేర్చినట్లు తెలిపారు. జిల్లాలో 5,735 సూక్ష్మ, చిన్న, మధ్యతరహా, భారీ పరిశ్రమలను రూ. 24,425 కోట్లతో పెట్టుబడితో స్థాపించి, 1,64, 693 మందికి ఉపాధి కల్పిస్తున్నామన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద జిల్లాకు మంజూరైన 1553 గృహాలలో 825 గృహాల నిర్మాణాలు చేపట్టినట్లు తెలిపారు. 446 మంది లబ్ధిదారులకు గ్రీన్ ఛానెల్ ద్వారా రూ.5.86 కోట్లు విడుదల చేశామన్నారు. రెండు పడక గదుల పథకం కింద జిల్లాకు మంజూరైన 39, 593 ఇళ్లకుగాను 30,068 ఇళ్ల పూర్తి చేసి, 29,098 ఇళ్లు లబ్ధిదారులకు కేటాయించామన్నారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్, జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మనుచౌదరి, జిల్లా అడిషనల్ కలెక్టర్లు రాధికా గుప్తా, విజయేందర్‌రెడ్డి, డీఆర్‌ఓ హరిప్రియ, వివిధ శాఖల జిల్లా అధికారులు వివిధ పార్టీ ప్రతినిధులు పాల్గొన్నారు.



# ఉత్తమ అధికారులు, ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు

సాక్షి, మేడ్చల్ జిల్లా: మేడ్చల్–మల్కాజ్‌గిరి జిల్లా కలెక్టర్ కార్యాలయం ఆవరణంలో స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం జిల్లాలోని వివిధ ప్రభుత్వ శాఖల్లో విధుల నిర్వహణలో భాగంగా ఉత్తమ సేవలు అందించిన 95 మంది అధికారులు, ఉద్యోగులకు ముఖ్యఅతిథులు, ప్రభుత్వ సలహాదారుడు కె.కేశవరావు, కలెక్టర్ మనుచౌదరి ప్రశంసాపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో డీసీపీ కోటిరెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్లు రాధిక గుప్తా, విజయేందర్‌రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి హరిప్రియ, వివిధ శాఖల జిల్లా అధికారులు, విద్యార్థులు, ఉద్యోగులు పాల్గొన్నారు.



కేశవరావుకు బొకే అందజేస్తున్న జిల్లా అడిషన్ కలెక్టర్ (రెవెన్యూ) విజయేందర్‌రెడ్డి



ప్రశంసా పత్రాలు అందుకుంటున్న జిల్లా బీసీ అభివృద్ధి శాఖ అధికారి రూనీసీరాణీ



డీఆర్‌ఓ హరిప్రియా



మాల్కాజిగిరి ఆర్డీఓ రాజేష్‌కుమార్



కీసర ఆర్డీఓ ఉపేందర్‌రెడ్డి



జిల్లా మైనింగ్ అధికారి సైదులు



జిల్లా సంక్షేమ అధికారి శారద



శామీర్‌పేట తహసీల్దార్ యాదగిరిరెడ్డి



సూపరింటెండెంట్ రాజేశ్వర్‌రెడ్డి

## విద్యార్థులకు నగదు పురస్కారం

మేడ్చల్: ఎల్లంపేట్ మున్సిపాలిటీలోని డబీల్‌పూర్ లోగల ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి పరీక్షల్లో ఉత్తమ మార్కులు సాధించిన మొదటి పది మంది విద్యార్థులకు గ్రామ మాజీ సర్పంచ్ రాజమల్లరెడ్డి రూ.లక్షన్నర ఆర్థిక సాయం అందజేశారు. శుక్రవారం పాఠశాలలో నిర్వహించిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో ఆయన పాల్గొని విద్యార్థులను సన్మానించి ఆర్థిక ప్రోత్సాహకాన్ని అందజేశారు. తన తండ్రి అంజిరెడ్డి జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన ట్రస్టు ద్వారా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు గౌస్, సత్యనారాయణ, అశోక్ తదితరులు పాల్గొన్నారు.



డబీల్‌పూర్‌లో నగదు పురస్కారాలు పొందిన విద్యార్థులతో నేతలు

**నాగారం జిల్లా పరిషత్ పాఠశాలలో..**

కీసర: నాగారం మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో 2025లో పదో తరగతి పరీక్ష ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన వారికి నగదు పారితోషకం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజ్యలక్ష్మి, అరవింద్, రఘు, సుమతి, సంధ్యారాణి, అజీజ్ అహ్మద్, వందన, పద్మ, సత్యశ్రీ, సరిత పాల్గొన్నారు.